వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యం

వేముల : రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెండ్లూరు గ్రామంలో మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అర్హులుగా ఉండి సంక్షేమ పథకాలు అందనివారు ఉండకూడదన్న ఉద్దేశంతోనే సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను అందించారన్నారు. ప్రతి నిరుపేద ఆర్థికంగా బలపడాలన్నదే జగన్ ఆశయమని, అందుకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేసి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైఎస్సార్ చేయూత ద్వారా ప్రతీ ఏడాది నగదు అందించడంతో పాటు ఈబీసీ నేస్తం ద్వారా నగదును అందజేశారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధిపొందిందని, ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మ్మెల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకష్టారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పేరం గంగిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, మహేశ్వర్ రెడ్డి, సహదేవరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, శశిధర్, వంశీధర్ రెడ్డి, యువనేతలు నాగెళ్ల పవన్‌విశ్వేశ్వరరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, జయసింహారెడ్డి, సుబ్బారెడ్డి, చిన్నరెడ్డి, మాజీ సర్పంచు ఓబులేశు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : రోటరీపురం, కొత్తకాలనీ, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ 27వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు గాజుల సలీమా, కోడి రమణ, రంగనాయకులు, బాబయ్య, అంకాలమ్మ



వీఎన్‌పల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, తదితరులు

ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్, నూరుబాషా కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ రసూల్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమెర హరినాథ్, సాకె నరేష్‌కుమార్, గూడూరు గురుప్రసాద్, కడియాల లక్ష్మీనారాయణ, కొంగనపల్లి మురళీ, సిద్దయ్య, పద్మనాభరెడ్డి, సంపత్, బాబయ్య, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, కౌన్సిలర్లు భార్గవి, రజియా, మాజీ కౌన్సిలర్ అరుణ, నాయకులు నాగరాజు, ప్రశాంత్, రాజా, చలపతి, జిల్లా యువజన కార్యదర్శి రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్..

పులివెందుల రూరల్ : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సంక్షేమ సారధి వైఎస్ జగనన్నను ఆశీర్వదించాలని మండల ఇన్‌చార్జి దుష్యంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రబల్లి, మల్లికార్జునపురం గ్రామాల్లో ఆయన వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు కౌశిక్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, దస్తగిరి, ఇమామ్‌షా, సంజీవులు, రామకృష్ణ, హరి, సూర్యనారాయణ, బలరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉమేష్, రామ్‌మల్లేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఈశ్వరయ్య, పుష్పనాథరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, డైరెక్టర్ రామమల్లేశ్వర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రజాక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యే, ఎంపీలకు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, మండల నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షులు రామాంజులరెడ్డి, శ్రీనివాసులరెడ్డి,



జమ్మలమడుగు : దుత్తలూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

గ్రామ నాయకులు మనోహర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌కుమార్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, రఘునాథరెడ్డి, రామచంద్రారెడ్డి (బాబు), బీసీ నాయకులు జూలు, రహంతుల్లా, సర్పంచు దస్తగిరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : గురిజాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గురిజాల ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని ప్రత్యూష 581 మార్కులు సాధించినందుకు అభినందించారు. అనంతరం అంకాలమ్మగూడూరులోని ఆంజనేయస్వామి గుడిలో మళ్లీ సీఎంగా జగన్ రావాలని హోమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కర్నాకర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, సర్పంచ్ రామ్‌శేఖర్, భాస్కర్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ అశోక్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, ఘనశ్యాంసుందర్‌రెడ్డి, వీరాంజనేయరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సతీష్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రిషికేశవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపిద్దామని తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని తేళ్లూరు, తుమ్మలపల్లె గ్రామాల్లో ఆయన మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో తేళ్లూరు వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, కొమ్మా రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, మధురెడ్డి, తుమ్మలపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచు రామసుబ్బారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, లక్ష్మీరెడ్డి, బాల ఎరికలరెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని గిడ్డంగివారిపల్లె, అశోక్‌నగర్ గ్రామాల్లో జడ్పీటీసీ సభ్యులు రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు యువరాజ్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్ రుక్మిణమ్మ, ఎంపీటీసీ వరాలమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, గంగినాయుడు, లోకేష్, రామకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మనందరికి అన్ని రకాలా మంచి చేస్తున్న జగనన్నను, అవినాష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డితో కలసి మండలంలోని గండికొవ్వూరు, ఓబుళనాయునిపల్లె, దళితవాడ, ఎస్సీకాలనీతో పాటు చక్రాయపేట పంచాయతీ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు మోపూరు కిరణ్‌కుమార్‌రెడ్డి, హర్షాద్, ఎంపీటీసీ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు గౌస్‌లాదం, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అమీర్, నేతలు బ్రంహానందరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి, నాగిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి, మునిరత్నంరెడ్డి, గంగిరెడ్డియోగాంజులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలో అభివృద్ధి పాలన అందిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆయన సోదరుడి కుమారుడు కృష్ణసాయిరెడ్డితో కలసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చెపుతున్న అబద్దపు హామీలను నమ్మొద్దన్నారు. చంద్రబాబు 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఎంచేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 5 సంవత్సరాల కాలంలో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు అధినేత సాయినాథ శర్మ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య, స్థానిక ఎంపీటీసీ రాఘవ యాదవ్, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతా రెడ్డి, డాక్టర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి ప్రజలను కోరారు. నగర పంచాయతీ అప్పాయపల్లెలోని 9వ వార్డులోని మాచిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డు, పైడిమాను కాలనీ, క్రాస్ రోడ్డు తదితర కాలనీల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గంగాధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సత్యంరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కొండారెడ్డి, శరత్‌బాబు, సాదిక్, జిలాన్, షావలి, దేవదానం, మస్తానయ్య, సతీష్‌రెడ్డి, భాస్కర్, కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేగా తనను 'ఫ్యాన్' గుర్తుపై ఓటువేసి ఆదరించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చేనేత నాయకుడు బడిగించల చంద్రమౌళి, డి.మహేశ్వర రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

■ మండలంలోని నెలనూతల, లింగాపురం, సుగాలి తండా, కంబాలదిన్నే, బొగ్గులపల్లి గ్రామాల్లో మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మీలు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహలక్ష్మీ, రామాంజనేయ యాదవ్, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, సర్పంచ్ బాలకొండయ్య, స్థానిక నాయకులు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, రామకృష్ణ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండలంలోని పి.బొమ్మెపల్లి, పట్టణంలోని 9వ వార్డులలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోమారు వైఎస్సార్ సీపీని గెలిపించాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు మళ్లీ అందుతాయన్నారు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24 వేలు వైఎస్సార్ నేతన్న నేస్తంతోపాటు, 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ వస్తోందన్నారు. వేణు, డాక్టర్ ఆగస్టీన్ రాజు, ఇన్‌చార్జి కిరణ్, కో ఆప్షన్ సభ్యుడు లక్ష్మయ్య, డైరెక్టర్లు లోగిడి జయన్న, మార్బల్‌శ్రీను, కత్తి శ్రీనివాసులరెడ్డి, చాంద్‌వలీ, నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని 17, 18 వార్డులలో డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఆ వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఎరికల రెడ్డి, శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు డి.సూర్యనారాయణ రెడ్డి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలోని చిన్నదుద్యాల గ్రామంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి రెడ్డి, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, రామాంజనేయులరెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చంటి, శ్రీను, సత్యంరెడ్డి, శివరామిరెడ్డి, గుర్రప్ప, గంగిరెడ్డి, కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేముల : పెండ్లూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి



పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ ప్రమీలమ్మ



దొమ్మరనంద్యాలలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



పులివెందుల : ఓట్లు అభ్యర్థిస్తున్న దుష్యంత్‌రెడ్డి, తదితరులు



ఎర్రగుంట్లలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతి ప్రియారెడ్డి



సింహాద్రిపురం : ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి



తొండూరు : తేళ్లూరులో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి, తదితరులు



లింగాలలో వికలాంగుడిని ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



చక్రాయపేట : గండికొవ్వూరు దళితవాడలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ కొండారెడ్డి, రోహన్ నాగిరెడ్డి



మైలవరం : ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేంపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న యువరాజ్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, తదితరులు



చిన్నదుద్యాలలో ప్రచారం చేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, మునిరాజారెడ్డి



కమలాపురం : పైడిమానులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ

తొండూరు : పది ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రధానోపాధ్యాయులు కేవీ సుబ్బారెడ్డి తెలిపారు. 50 మంది విద్యార్థులకు గాను 50 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించినట్లు ఆయన తెలిపారు. ఎస్.గౌతమ్ 577 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. హారిక 563, మహేంద్ర 553, 500 మార్కులకు పైగా 13 మంది విద్యార్థులు సాధించారన్నారు.



ఎస్.గౌతమ్ 577

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పోట్లదుర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాల మండలంలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచింది. పోట్లదుర్తి, చిలంకూరు, ఎర్రగుంట్లలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. పోట్లదుర్తిలో జశ్వంత్‌కుమార్‌రెడ్డి (577), జీ సరస్వతి (570), ఎస్ హర్షిన (565) మార్కులు సాధించారు. ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 47 మందికి గాను 41 మంది ఉత్తీర్ణత సాధించారు. కే మేఘన (563), ఎస్ గులాబ్‌చాంద్ (556), తేజ (533), బాలుర ఉన్నత పాఠశాలలో 196 మందికి గాను 149 మంది ఉత్తీర్ణత, మంజుల యోగేశ్వర్ (561), అబ్దుల్‌రఫీ (552), ఎస్ జుబేద్ (540), జిల్లా పరిషత్ స్టేషన్ స్కూల్ ర్రగుంట్లలో 21 మందికి గాను, 11 మంది ఉత్తీర్ణత సాధించారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని గంగాయపల్లెలో వున్న ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన 94 మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 62 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన జీ వెంకటసాయి 578 మార్కులు సాధించాడు. ఎస్ఎమ్‌డీ సిరాజుద్దీన్ 577 మార్కులు, డీ అక్షయ 575 మార్కులు సాధించారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఇంగ్లీషు మీడియంలో 32 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 33 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఎమ్ మనోజ్ కుమార్ 563 మార్కులు, ఎస్ సమీరా 556 మార్కులు, లోకేష్ 550 మార్కులు సాధించారు.



జీ వెంకట సాయి 578



సిరాజుద్దీన్ 577

తెలుగు మీడియంలో 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణులయ్యారు. పెద్దపుత్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13 మంది ఉత్తీర్ణులయ్యారు. గంగాయపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 65 మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో పరీక్షలు రాయగా 58 మంది ఉత్తీర్ణులయ్యారు. వేదాస్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 100 మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో పరీక్షలు రాయగా 99 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలం మొత్తం మీద 357 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 345 మంది ఉత్తీర్ణులై 96.63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో లిల్లెమ్మ తెలిపారు. ఇందులో 200 మంది బాలురకు 192 మంది, 157 మంది బాలికలకు 153 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

కమలాపురంలో..

కమలాపురం: బాయ్స్ హైస్కూల్‌కు చెందిన అబ్దుల్ రహమాన్, నల్లింగాయపల్లె జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎ. సింధుజలు 570 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎస్. వెన్నెల, సి. అనూషలు 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. నల్లింగాయపల్లెకు చెందిన పి. వెంకట జగన్ 564 మార్కులతో తృతీయ స్థానంలో కమలాపురం జడ్పీ గరల్స్ హైస్కూల్‌కు చెందిన బి.రోహిణి 563 మార్కులతో నాల్గవ స్థానంలో నిలిచారు. ఎంజేపీ ఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన బి. భరత్ 562 మార్కులతో ఐదవ స్థానంలో నిలిచాడు. ప్రైవేట్ పాఠశాలల్లో స్వామి వివేకానంద హైస్కూల్‌కు చెందిన ఎం.దివ్య శరణ్య 582 మండల టాపర్‌గా నిలిచింది.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మార్వాడి వీధిలో ఉన్న ఉర్దూపాఠశాల వందశాతం ఫలితాలను సాధించి వరుసగా హ్యాట్రిక్ సాధించింది. బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అపర్ణకు 587 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. దేవగుడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి. వైష్ణవికి 575 మార్కులు, కస్తూర్బా గాంధీ ఉన్నతపాఠశాల డి.లాహిత్య 575, జ్యోతిరావుపూలే బాలుర పాఠశాలలో సి.మధు 558 మార్కులు ఉర్దు స్కూల్‌కు చెందిన నఫీసా 564 సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.



అచ్యుత 576



వెంకట నవ్యదుర్గ 576

అజితకు అభినందనలు

ముద్దనూరు : పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లాలో టాపర్‌గా నిలిచిన అజితకు విద్యాశాఖాధికారులు అభినందనలు తెలియజేశారు. స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని అజిత 590 మార్కులతో జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచినట్లు డిప్యూటీ విద్యాశాఖాధికారి కృష్ణప్ప తెలిపారు. మంగళవారం ఆయన ఎంఈవోలు సుబ్బారావు, నాగేశ్వరరావు నాయక్, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, స్థానిక ప్రధానోనోపాధ్యాయుడు ఆకుల శ్రీనివాసులుతో కలిసి జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతూ అజిత 590 మార్కులతో, 589 మార్కులతో ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి దివ్యశ్రీ ,588 మార్కులతో దువ్వూరు మండలం మాచినపల్లె విద్యార్థిని సుమిత్రలు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మార్కులు సాధించడంపట్ల వారు హర్షం వ్యక్తం చేసారు.



అజితను అభినందిస్తున్న డిప్యూటీ విద్యాశాఖాధికారి

ఓపీఓలకు ఎన్నికల విధులపై శిక్షణ

లింగాల : ఎన్నికల విధులపై ఓపీఓలకు మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. తహసీల్దార్ రాము ఆధ్వర్యంలో ఏఎల్ఎంటీఎస్‌లు ఓపీఓలకు శిక్షణ నిచ్చారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విధివిధానాలపై వారికి శిక్షణ ఇచ్చారు. ఏఎల్ఎంటీఎస్‌లు పద్మనాభరెడ్డి, సెల్వరాజ్, తహసీల్దార్ రాము, డీటీ త్రిభువన్‌రెడ్డి, ఆర్ఐ సురేంద్ర, వీఆర్వోలు, పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పట్టణంలోని ఎంపీడీఓ సభాభవనంలో మంగళవారం మండలంలోని ఓపీఓలకు ఓటింగ్ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ సాజన్యలక్ష్మీ నిర్వహించారు. అలాగే ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు నియమ నిబంధనలను సూచించారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

ఘనంగా రథోత్సవం

జమ్మలమడుగు : పట్టణంలోని నారాపుర వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రాకార రథోత్సవాన్ని నిర్వహించారు. చైత్ర మాసం పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఆలయంలో టీటీడీ, శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యంలో భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు ఎక్కువగా సంఖ్యలో పాల్గొన్ని రథాన్ని లాగడం కోసం పోటీ పడ్డారు. కార్యక్రమంలో టీటీడీ ఇన్‌స్పెక్టర్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వెంట మేముంటాం

అరటి రైతులను ఆదుకున్నది జగనన్నే..
అరటి రైతులు

పులివెందుల టౌన్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట మేముంటూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించి మళ్లీ సీఎం చేసుకుంటామని అరటి వ్యాపారులు, కార్మికులు తెలిపారు. మంగళవారం స్థానిక విజయగార్డెన్‌లో అరటి వ్యాపారులు, కార్మికులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, లింగాల మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ వచ్చారన్నారు. కరోనా కష్టకాలంలో ప్రభుత్వమే అరటికాయలను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందుల వ్యాప్తంగా అరటిరైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో బ్రాహ్మణపల్లె సమీపంలో అరటి రైతుల కోసం కోల్డ్‌స్టోరేజ్‌ను నిర్మించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అంతేకాక అరటి పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారన్నారు. అనంతరం అరటి వ్యాపారులు రాధాకృష్ణ, మహేశ్వర్‌రెడ్డి, రామచంద్రరావు, రాజగోపాల్‌రెడ్డిలతో పాటు 100 మంది వ్యాపారులు, 2వేల మంది కార్మికులతో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశంలో ప్రతి ఒక్కరు ముక్తాకంఠంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను తమ సంపూర్ణ మద్ధతి ప్రకటించారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్‌యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వేముల జడ్పీటీసీ సభ్యులు బయపురెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

టీడీపీ నుంచి వైఎస్ఆర్‌సీపీలో చేరిక

చక్రాయపేట : మండలంలోని పలు మైనార్టీ కుటుంబాలు మంగళవారం మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్ఆర్‌సీపీలో చేరారు. చక్రాయపేటకు చెందిన మున్నా, కరీముల్లా, జబీవుల్లా, ఇబ్రహీం, అబ్దుల్‌కరీం, ఫయాజ్, ముబారక్, మహబూబ్ బాషా, ఇబ్రహీం, చాంద్, మహబూబ్‌పీర్, ఖలీల్, రహమత్‌బీ, షర్మిళ, షాహీదా, షాహీన్, మస్తాన్‌బీ మరిన్ని కుటుంబాలవారికి వైఎస్ కొండారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తాము వైఎస్ఆర్‌సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, ఉపసర్పంచ్ గంగిరెడ్డి, మునిరత్నంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గౌస్‌లాదం, సచివాలయ కన్వీనర్ చంద్ర, ఏసోబు, బాబు, దేవభాస్కర్, బాబావల్లి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ కొండారెడ్డి సమక్షంలో వైఎస్ఆర్‌సీపీలో చేరిన మైనార్టీలు

వనభోజనాలు

లింగాల : మండలంలోని ఎగువపల్లెలో మంగళవారం గ్రామ ప్రజలంతా వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి తర్వాత ప్రతీ ఏటా వనభోజనాలకు వెళ్లడం ఇక్కడ ఆనవాయితీగా సాగుతోంది.